క్లుప్తంగా

కలెక్టర్ లక్ష్మీశను అభినందించిన పీసీ రాయులు



జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశను సత్కరిస్తున్న డాక్టర్ పీసీ రాయులు

తిరుపతి కల్చరల్: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశను కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ రాయులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి, అభినందించారు. వివిధ కేంద్ర, రాష్ట్ర సంప్రదింపుల కమిటీల అధ్యక్షుడిగా, సభ్యునిగా తాను చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పీసీ రాయులు వివరించారు.

నేడు మేకల బండ పుస్తకావిష్కరణ

తిరుపతి కల్చరల్: తిరుపతి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత ఆర్‌సీ కృష్ణస్వామి రాజు నవల మేకల బండ పుస్తకావిష్కరణ సభ ఆదివారం సాయంత్రం 4 గంటలకు యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నారు. తిరుపతి జిల్లా రచయితల సంఘం కార్యదర్శి డాక్టర్ మన్నవ గంగాధర్‌ప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి పుస్తక ఆవిష్కరణ కర్తగా శ్వేత డైరెక్టర్ భూమన్, విశిష్ట అతిథిగా ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ సాయికృష్ణయాచేంద్ర హాజరకానున్నారు. అలాగే పుస్తక సమీక్షకులుగా ఎస్వీయూనివర్సిటీ తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ, ఆత్మీయ అతిథులుగా పరీక్షల నియంత్రణాధికారి, యోగి వేమన వర్సిటీ ఆచార్య నల్లపరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, వెటర్నరీ కళాశాల సర్జరీ, రేడియాలజీ విభాగాధిపతి ఆచార్య ఆర్ వీ.సురేష్‌కుమార్ హాజరు కానున్నారు.

సనాతన ధర్మానికి వేదాలే మూలం



సదస్సులో ప్రసంగిస్తున్న వేదిక్ వీసీ రాణి సదాశివమూర్తి

తిరుపతి సిటీ: భారతీయ సనాతన ధర్మానికి వేదాలే మూలమని వాటిలోని జ్ఞానాన్ని తెలుసుకోవాలని వేదిక్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి పిలుపునిచ్చారు. శనివారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వేద భాష్య విభాగం ఆధ్వర్యంలో జరిగిన భారతీయ జ్ఞానపరంపరలో శిక్షాగ్రంథాల గొప్పతనం అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భారతీయ జ్ఞాన పరంపర అనేది దేశానికి ఉన్న అపార సంపద అన్నారు. మన రుషులు భూత, భవిష్యత్, వర్తమాన కాలాల్లోని పలు విషయాలను దూరదృష్టితో వేల సంవత్సరాల ముందే వేదాలు, శాస్త్రాలలో వివరించారని తెలియజేశారు. ఎన్ఎస్‌యూ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, మహామహోపధ్యాయ సత్యవాగీశ్వర ఘనాపాఠి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ ప్రతిష్ట అభినందనీయం

తిరుపతి కల్చరల్: ఇటీవల ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం నేపథ్యంలో తొలగించిన శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ కాపునాడు జిల్లా అధ్యక్షుడు సరితా నాగరాజు రాయల్ తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. లీలామహల్ కూడలిలో రాయలవారి విగ్రహం పునః ప్రతిష్ఠించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అయితే ప్రస్తుతం ప్రతిష్ఠించిన విగ్రహం ఫైబర్‌తో తయారు చేసిందని, కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని, ఇందుకోసం టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. కాపునాడు నేతలు గుట్టా నాగరాజు రాయల్, సింగంశెట్టి సుబ్బరామయ్య, డాక్టర్ కరుణానిధి, వెంకట్ రాయల్, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆరోగ్య చైతన్య ప్రదర్శన



ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న జానపద కళాకారులు

తిరుపతి కల్చరల్: జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి అరుణ సులోచన ఆదేశాల మేరకు హెచ్ఐవీ, ఎయిడ్స్, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ లింక్ వర్కర్స్ స్కీమ్ జిల్లా రిసోర్స్ పర్సన్ కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని కూడలిలో శనివారం ప్రదర్శించిన ఆరోగ్య చైతన్య సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జానపద కళాకారులు హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ, ఆరోగ్య పరిరక్షణపై అద్భుత పాటలు, నాటికలను చక్కటి హావభావాలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డబ్ల్యూ ఎస్.మీనాక్షి, బాలసుబ్రమణ్యం, జానపద కళాకారులు రెడ్డెప్ప, కవిత, నారాయణ, రవి, చలపతి, గ్రాసం సంస్థ దొరస్వామి పాల్గొన్నారు.

జగనన్న పాలనలో మహిళలే మహారాణులు

- అన్నమయ్య సర్కిల్లో మహిళల ఆత్మీయ సమావేశం
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



అన్నమయ్య సర్కిల్ వద్ద ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: రాష్ట్రంలోని ప్రతి అక్కా, చెల్లి, తల్లి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బాగుంటేనే వారి ఇంటితోపాటు రాష్ట్రం బాగుంటుదన్న ఆలోచనతో అనేక సంక్షేమ పథకాలను అందించి మహిళలను మహారాణులుగా జీవించేలా చేసిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని డిప్యూటీ మేయర్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి సగర్వంగా చెప్పారు. తిరుపతి అన్నమయ సర్కిల్లో శనివారం స్థానిక మహిళలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో భూమన అభినయ్‌రెడ్డి పాల్గొన్నారు. అభినయ్‌కి మహిళలు హారతులు పట్టి నీరాజనం పలికారు. ఎమ్మెల్యే భూమన, డిప్యూటీ మేయర్ అభినయ్, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు చేసినంత మేలు గత ఏ ప్రభుత్వంలోనూ ఏ నాయకుడూ చేయలేదన్నది అక్షరసత్యమని మహిళలు చెప్పారు. అనేక సంక్షేమ పథకాలను అందించి తమ జీవితాల్లో వెలుగులు నింపారని సంతోషం వ్యక్తం చేశారు. తిరుపతిలో ఎన్నడూ లేనంతగా అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధిని కళ్లారా చూశామని, ఇంతకన్నా ఇంకేం కావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే మా ఓటు అని ముక్తకంఠంతో చెప్పారు. అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు గంట సమయం ఓటు వేసేందుకు కేటాయిస్తే, నగర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఐదేళ్లు బాధ్యతగా పని చేస్తానన్నారు. ప్రతి రహదారికి మహనీయుల పేర్లను రోడ్లకు పెట్టామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా సంక్షేమానికి కృషి

తిరుపతి తుడా: డిప్యూటీ మేయర్‌గా నగర ఉన్నతికి, ప్రజల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేశానని వైఎస్ఆర్ సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ డ్రైవర్లతో శనివారం స్థానిక ఓ ప్రైవేటు హోటల్లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు, డ్రైవర్లకు వేతనాలను పెంచిన చరిత్ర సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. పారిశుధ్య కార్మికులు, డ్రైవర్లు, తెలుగు గంగ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



ఆత్మీయ సమావేశంలో అభినయ్‌తో మున్సిపల్ కార్పొరేషన్ డ్రైవర్లు

చట్ట ప్రకారమే అనుమతులు

- ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- తిరుపతి రూరల్ ఎంపీడీఓ రమేష్‌బాబు

తిరుపతి రూరల్: గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు, ఆస్తులపై రాజకీయ, వాణిజ్య ప్రచారానికి సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలు, వాల్‌పోస్టర్లను ఏర్పాటు చేసుకునేందుకు చట్టప్రకారమే అనుమతులు ఇస్తామని తిరుపతి రూరల్ మండలం ఎంపీడీఓ రమేష్‌బాబు తెలిపారు. రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎలాంటి ప్రచారాలకు అయినా ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అన్నారు. ప్రచారం కోసం ఇష్టారాజ్యంగా గోడపత్రికలు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయకూడదని సూచించారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని కోరారు. ప్రభుత్వం విధించిన నిబంధనల మేరకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అనుమతులు లేకుండా ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు, ఆస్తులపై గోడపత్రికలు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఏమైనా ప్రచార సామగ్రిని ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపల్‌కు అభినందనలు

తిరుపతి తుడా: స్విమ్స్ పరిధిలోని కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపల్ డాక్టర్ మాధవిని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ కుమార్ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జైపూర్లో నిర్వహించిన ఫిజియో సమ్మిట్ కాన్ఫరెన్స్, కర్ణాటక రాష్ట్రం ధార్వాడ్లో నిర్వహించిన ఫిజియో కాన్ఫరెన్స్ వేదికలపై డాక్టర్ మాధవి రెండు ప్రత్యేక అవార్డులను అందుకున్నారు. వివిధ అంశాల్లో అత్యుత్తమ ప్రజెంటేషన్ ఇవ్వడంతో డాక్టర్ మాధవిని ఐన్‌స్టీన్ జెరోమ్ ఎక్సలెన్స్ అవార్డు, ఫిజియోరత్న అవార్డుతో సత్కరించారు. ఈ క్రమంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన డాక్టర్ మాధవిని సిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ కుమార్ జ్ఞాపికతో అభినందించారు.



డాక్టర్ మాధవిని అభినందిస్తున్న స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్

ఆందోళన విరమించిన జూనియర్ డాక్టర్లు

తిరుపతి తుడా: స్టైఫండ్ విడుదల చేయాలంటూ మూడు రోజులుగా తిరుపతి రుయా ఆసుపత్రిలో నిరసన వ్యక్తం చేస్తున్న జూనియర్ డాక్టర్లు ఉన్నతాధికారుల చొరవతో ఆందోళనను విరమించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆ దేశాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి రుయా అధికారులతో శనివారం చర్చలు జరిపారు. రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు వివిధ విభాగాధిపతులు ముందుగా చర్చలు జరిపారు. స్టైఫండ్ సకాలంలో మంజూరు కాకపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఇకపై విభాగాధిపతులు ప్రతి నెలా జూనియర్ డాక్టర్ల అటెండెన్స్‌ను సకాలంలో పంపించాలని నిర్ణయించారు. పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల స్టైఫండ్‌ను మరో నాలుగు రోజుల్లో విడుదల చేయించేందుకు కృషి చేస్తామని జూనియర్ డాక్టర్లకు హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించి, విధుల్లోకి వెళ్లారు.

పేదల ఇళ్ల కోసం... కుంట్రపాకం గుట్ట ముట్టడి

- 3 వేల మంది పేదలతో కమ్యూనిస్టు పార్టీల ఆందోళన
- అడ్డుకున్న రెవెన్యూ అధికారులు



కుంట్రపాకంలో సీపీఐ, సీపీఎం నాయకులతో చర్చిస్తున్న తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి

తిరుపతి రూరల్: కుంట్రపాకం పంచాయతీలో ఉద్రిక్తత నెలకొంది. పేదలకు ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో వేలాది మందితో ముట్టడి కార్యక్రమం చేపట్టారు. సర్వే నెంబర్ 612లో గుట్ట పోరంబోకుగా నమోదైన 131 ఎకరాల ప్రభుత్వ భూమిలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీలు డిమాండ్ చేశాయి. తిరుపతి, తిరుపతి రూరల్ మండలాలకు చెందిన 3వేల మందితో ఆందోళన చేపట్టారు. గుడిసెలు వేసేందుకు ప్రయత్నించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ ప్రయత్నాలను తిరుపతి రూరల్ తహసీల్దార్ మెహబూబా బీ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం...

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి తెలిపారు. కుంట్రపాకం గుట్ట వద్ద ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆయన సందర్శించారు. ఆందోళనకారులతో మాట్లాడారు. 612లోని 131 ఎకరాల గుట్ట పొరంబోకు భూమి గ్రీన్ ట్రిబ్యునల్ పరిధిలో ఉందని, అక్కడ ఎలాంటి స్థలాలు ఇవ్వడానికి అనుమతి లేదని తెలిపారు. ఇళ్ల స్థలాలు లేనివారి దరఖాస్తులు ఇస్తే... పరిశీలించి అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడో ఇవ్వడం కాదని, గుట్ట వద్దే ఇవ్వాలని సీపీఐ, సీపీఎం నాయకులు పెంచలయ్య, సహదేవ, రాధాకృష్ణ డిమాండ్ చేశారు. తిరుపతి రూరల్ తహసీల్దార్ మెహబూబా బీ, ఆర్ఐ శివకుమార్, వీఆర్ఓ బాబ్జి పాల్గొన్నారు.

నాలెడ్జ్ హబ్‌గా డేటా సైన్స్ సెంటర్



ఫిషర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముఖ్యఅతిథులు

- సాంఖ్యక శాస్త్రానిదే భవిష్యత్
- ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ

తిరుపతి సిటీ : సాంఖ్యక శాస్త్ర విద్యార్థులకు డేటా సైన్స్ సెంటర్ నాలెడ్జ్ హబ్‌గా ఉపయోగ పడుతుందని తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం పద్మావతి మహిళావర్సిటీ, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ అండ్ స్టాటిస్టిక్స్ (ఐఎస్‌పీఎస్) సంయుక్త ఆధ్వర్యంలో వర్సిటీలో డేటా సైన్స్‌లో స్టోకాస్టిక్ మోడల్స్ అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. మెషిన్ లెర్నింగ్‌లో ఎదురయ్యే సమస్యలను పరిష్కారించగల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంఖ్యక శాస్త్ర నిపుణుల్లో ఉంటుందన్నారు. డేటా సైంటిస్టులు వ్యవస్థాపకులుగా మారే అవకాశాలు డేటా సైన్స్‌తోనే సాధ్యమన్నారు. యువత దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఐఎస్‌పీఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ డేటా సైన్స్‌దేనని, సాంఖ్యక శాస్త్రంపై యువత దృష్టి సారించాలని సూచించారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో డేటా సైన్స్ సెంటర్‌ను ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి నెలకొల్పినట్లు తెలిపారు. సెక్రెటరీ, చీఫ్ స్టాటిస్టిషియన్ ఆఫ్ ఇండియా డాక్టర్ జీపీ సమంత చేతుల మీదుగా డేటా సైన్స్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంఖ్యక శాస్త్ర పితామహుడు డాక్టర్ ఫిషర్ చిత్రపటానికి ముఖ్యఅతిథులు నివాళులర్పించారు. ఐఎస్‌పీఎస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎస్‌సీ మాలిక్, కాలిఫోర్నియాకు చెందిన ప్రొఫెసర్ బారీ సీ ఆర్నాల్డ్, వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజిని, ప్రొఫెసర్ సేతురామన్, ఎస్ బాలకృష్ణ, టీ వీ రామనాథన్ పాల్గొన్నారు.

ఘనంగా గంధ మహోత్సవం

తిరుపతి కల్చరల్: ఖాద్రీపీఠం 75వ గంధోత్సవం సందర్భంగా శనివారం రాత్రి ఎస్వీ యూనివర్సిటీ సమీపంలోనున్న దర్గాలో గంధ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ స్థాయిలో ఉర్దూ కవి సమ్మేళనం చేపట్టారు. ఈ కవి సమ్మేళనంలో రాయలసీమ జిల్లాల నుంచి విచ్చేసిన పలువురు కవులు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా షఫీ అహ్మద్ ఖాద్రీ మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా దర్గాలో ప్రతి ఏటా గంధోత్సవంతో పాటు ఉర్దూ కవి సమ్మేళనం చేపడుతున్నట్లు తెలిపారు. హిందూ, ముస్లింలు కలిసి ఆత్మీయత చాటుతూ గంధోత్సవం జరుపుకోవడం అభినందనీయమన్నారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ముస్లింలకు ప్రాధాన్యం కల్పిస్తూ అనేక మందిని వివిధ పదవుల్లో నియమించారని తెలిపారు. వైఎస్ఆర్ సీపీ నేత ఎంవీఎస్ మణి, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే బాబు, ఉర్దూ కవులు తస్లీ అహ్మద్ ఖాద్రి, డాక్టర్ అమీనుల్లా ఖాదరి, ఉస్మాన్ ఖాదరి, టిప్పూ ఖాదరి, ముత్త వల్లీలు నజీర్, చాంద్‌బాషా, గఫూర్, రహీం పాల్గొన్నారు.

డిజీ లాకర్‌పై అవగాహన

తిరుపతి సిటీ: ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు శనివారం డిజీ లాకర్‌పై కళాశాల అధికారులు అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ పౌరుల కోసం చేపట్టిన డిజీ లాకర్ సర్వీసును ఎస్వీ యూనివర్సిటీ ఆదేశాల మేరకు కళాశాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించామన్నారు. దీంతో విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్, పాన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ధ్రువపత్రాలను జాగ్రత్తగా భద్రపరచుకోవచ్చని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖరులు, అటానమస్ కో–ఆర్డినేటర్ పరమేశ్వర్, నోడల్ ఆఫీసర్లు చంద్రయ్య, శివకుమార్, పి.సృజన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువతే కీలకం

తిరుపతి సిటీ: దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతదే కీలక పాత్ర అని ఎస్వీయూ రిజిస్ట్రార్ మహ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన చర్చా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ యువత విద్యావిజ్ఞానం, ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రొఫెసర్ ఎంవీ మురళీధర్, టి.దామోదర్, టి.మధు, దివ్యవాణి, క్రిష్ణవేణి, అన్నపూర్ణ, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఏపీసీపీఎస్ఈఏ అసోసియేట్ ప్రెసిడెంట్‌గా చీర్ల కిరణ్

తిరుపతి(అలిపిరి): ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా చీర్ల కిరణ్ ఎన్నికయ్యారు. శనివారం విజయవాడలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో చీర్ల కిరణ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో అన్ని జిల్లాల ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

వెల్డింగ్ షాపులకు స్థలాలు ఇప్పించండి

తిరుపతి కల్చరల్: వెల్డింగ్ షాపులే జీవనాధారంగా బతుకుతున్న తమకు వెల్డింగ్ నిర్వహణ కోసం స్థలాలు ఇప్పించి ఆదుకోవాలని శ్రీవేంకటేశ్వర ఫ్యాబ్రికేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.మహేష్ విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. తిరుపతి నగరంలో ట్రాఫిక్ ఇబ్బందుల నేపథ్యంలో షాపులను మార్పు చేయాలని గతంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సూచించారని తెలిపారు. ఈ మేరకు తమకు ఆటోనగర్‌లో వెల్డింగ్ షాపులకు సర్వేనెంబర్ 74/7, 95/2 సర్వే నెంబర్‌లో స్థలాలను కేటాయించారని తెలిపారు. తమకు కేటాయించిన వాటిని అప్పగించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. షాపులు కేటాయించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు గతంలో కేటాయించిన స్థలాన్ని ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కుమార్, గోవింద్, జయరాం, గోపాల్, హరిరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూపుతూ... సంక్షేమాన్ని వివరిస్తూ



శ్రీనివాసపురంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- శ్రీనివాసపురంలో చెవిరెడ్డి లక్ష్మి ఆత్మీయ పలకరింపు

తిరుపతి రూరల్: శ్రీనివాసపురం పంచాయతీలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి చేపట్టిన గడప గడపలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి అపూర్వ ఆదరణ లభించింది. చెవిరెడ్డి లక్ష్మి శ్రీనివాసపురం పంచాయతీలో రెండో రోజు శనివారం కూడా గడప గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించి, వైఎస్ఆర్ సీపీని గెలిపించాలని కోరారు. ముందుగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన ఆమె అక్కడి మహిళలకు నమస్కరిస్తూ గడపగడపకు వెళ్లారు. గడప గడపలోనూ ఆమెకు మహిళలు కర్పూర హారతులు పట్టారు. పూల వర్షం కురిపించారు. పద్మావతిపురం మాజీ సర్పంచ్ గణపతినాయుడు, సర్పంచ్ పద్మావతి, ఎంపీపీ వేముల యశోద, వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, ఉప సర్పంచ్ సునీల్ చౌదరి, డివిజన్ అధ్యక్షుడు లోకేష్‌రెడ్డి, రషీనాథ్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అరుణాచలం, మహేశ్వరి, ఫాతిమా, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగనన్న పాలన మళ్లీ రావాలి

- చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన మళ్లీ రావాలని, అప్పుడే రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉంటారని, దీనికోసం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించి, వైఎస్ఆర్ సీపీని గెలిపించి జగనన్నకు కానుక ఇచ్చేందుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అభ్యర్థించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి ముందు చూపుతో చేసిన అభివృద్ధి పనులతో చంద్రగిరి నియోజకవర్గ రూపురేఖలు మారాయని.. చంద్రగిరి చరిత్రలో జగనన్న పాలన చిరస్మరణీయంగా నిలుస్తుందని ఆయన వెల్లడించారు. శనివారం చంద్రగిరి మండలం రంగంపేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీటీసీ భోస్ చంద్రారెడ్డితో కలసి నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల జాబితాలను అందజేశారు. తండ్రికి తగ్గ తనయునిగా జనం ముందుకు వచ్చిన తన అన్నయ్య మోహిత్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. అనునిత్యం చంద్రగిరి ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని, కరోనా వంటి కష్టం వచ్చినా.. వరదలు వంటి విపత్తు వచ్చినా.. ఎవ్వరికి ఏ ఆపద వచ్చినా.. నేనున్నాను అంటూ అండగా నిలిచారంటూ గుర్తు చేశారు. దీంతో పండుగలు వచ్చినా పర్వదినాలు వచ్చినా తన కుటుంబ సభ్యులకంటే ఎక్కువగా ప్రజలకు ఏదో ఒకరకంగా సాయం చేస్తూ ప్రతి ఇంటికీ ఓ పెద్ద దిక్కుగా నిలిచే మంచి మనసున్న వ్యక్తిగా అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి చేసిన మేలుకు రుణం తీర్చుకోవాలంటే వైఎస్ఆర్ సీపీకి ఓటు వేయడం ఒక్కటే తమకున్న అవకాశం అంటూ పలువురు మహిళలు బహిరంగంగా స్పష్టం చేశారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని ఎక్కడా లేని విధంగా దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చుతో అభివృద్ధి చేసి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోనీష్ రెడ్డి, నాయకులు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటరమణ , మట్టా మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ జాబితాను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుపతి(అలిపిరి): తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కాకుండా నేరుగా దర్శనం కల్పిస్తున్నారు. శుక్రవారం రథసప్తమి సందర్భంగా రాత్రి వరకు 77,483 మంది స్వామివారిని దర్శించుకోగా 19,276 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు డైరెక్టు లైన్ ద్వారా 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

కాంగ్రెస్ ప్రజా చైతన్య సమావేశం

తిరుపతి(అలిపిరి): కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుపేదల అప్పుల మాఫీ చేస్తామని.. మాజీ ఎంపీ చింతామోహన్ అన్నారు. శనివారం సాయంత్రం టీటీడీ పరిపాలన భవనం, రాజీవ్ గాంధీ కూడలి, నాలుగు కాళ్ల మండపం, ఆర్టీసీ బస్టాండు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేళ్ల పాలనలో నిరుపేదలు మరింత అప్పుల్లో కూరుకుపోయారని.. కుటుంబ పోషణ కోసం నిరుపేదలు అప్పులు చేశారని.. నేడు అప్పులు కట్టలేకపోవడంతో బ్యాంకులు, వడ్డీ వ్యాపారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తిరుపతి రాజధాని అవుతుందని తెలిపారు. గోపి గౌడ్, తేజోవతి, శాంతి యాదవ్, మునిశోభ, సిందూజా, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పుట్టాలమ్మ ఆలయ కుంభాభిషేకం ప్రారంభం



విశేష అలంకరణలో స్వామివారు

చంద్రగిరి: కొత్తపేటలో వెలసిన శ్రీశ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామివారి ఆలయ త్రయాహ్నిక జీర్ణోద్ధరణ కుంభాభిషేక మహోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం గణపతి పూజతో ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకుడు శివకుమార్ శర్మ మాట్లాడుతూ సోమవారం ఉదయం 10.27 గంటలకు మృగశిర నక్షత్రం, మేషలగ్నంలో శ్రీమల్లేశ్వర స్వామివారి ఆలయ జీర్ణోద్ధరణ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

అధునాతన సాంకేతికాలపై అవగాహన అవసరం



అవగాహన కార్యక్రమంలో అధ్యాపకులు

రామచంద్రాపురం: ఫార్మసీ విద్యార్థులకు అధునాతన సాంకేతికాలపై అవగాహన అవసరమని ప్రొఫెసర్ రవిశంకర్ అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ కెమిస్ట్రీ అనాలసిస్, గ్లోరీ ఫార్మా కెమ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఫార్మసీ విద్యార్థులకు ఔషధ రసాయన శాస్త్రంలోని స్ట్రక్చర్ స్కెచింగ్‌కు పెలుసిడ్ అప్రోచెస్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్‌బాబు, కరస్పాండెంట్ సుమలత, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగుడుపల్లిలో టీటీడీ బోర్డు సభ్యురాలు



టీటీడీ బోర్డు సభ్యురాలు సీతారెడ్డిను సత్కరిస్తున్న బోడిరెడ్డి అచ్యుతరెడ్డి దంపతులు

చంద్రగిరి: గంగుడుపల్లి గ్రామానికి తెలంగాణ చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి సతీమణి, టీటీడీ బోర్డు సభ్యురాలు సీతా రెడ్డి సందర్శించారు. గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకురాలు, చంద్రగిరి ఏరియా ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ బోడిరెడ్డి అచ్యుత రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి దంపతుల ఇంట్లో ఓ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమానికి హాజరై, మధ్యాహ్నం అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా అచ్యుత రెడ్డి దంపతులు సీతారెడ్డిని ఘనంగా సత్కరించి, ఆడపడుచుకు లాంఛనాలను అందజేశారు. అచ్యుత రెడ్డి కుటుంబ సభ్యులకు తనకు ఎంతో ఆత్మీయులని, వారితో పాటు గ్రామస్తులను కలవడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.

హెచ్‌ఐవీపై కళాజాతాతో అవగాహన



టవర్‌క్లాక్ సెంటర్‌లో హెచ్‌ఐవీపై నాటక ప్రదర్శన

చంద్రగిరి: హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ శనివారం స్థానిక టవర్‌క్లాక్ సెంటర్ వద్ద కళాజాత బృందం సభ్యులు వీధి నాటకాన్ని ప్రదర్శించారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, వ్యాధి ఎలా సంక్రమిస్తుంది, ఎలా వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. అంతుకాకుండా హెచ్‌ఐవి సోకిన వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపకుండా సమాజంలో కలసి జీవించాలని సూచించారు. అదే విధంగా క్షయ, సుఖవ్యాధుల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌ఫండ్ ఇండియా డీఆర్‌పీ వేణుగోపాల్, సూపర్‌వైజర్ బాలసుబ్రమణ్యం రాజు, రామకృష్ణ, కళాశాతా బృందం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో తోగటిపల్లె విద్యార్థిని ప్రతిభ



ముద్దిశెట్టి అంజలి

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలం రంగన్నగారిగడ్డ పంచాయతీ తోగటిపల్లె గ్రామానికి చెందిన ముద్దిశెట్టి అంజలి జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్‌లో 82.95 శాతం మార్కులు సాధించింది. తల్లిదండ్రులు రోజారమణి, బాబు తదితరులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

సంక్షేమ సారథి జగనన్న పాలన..
మళ్లీ రావాలి

- చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



సంక్షేమ జాబితాను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన మళ్లీ రావాలని, అప్పుడే రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉంటారని, దీని కోసం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించి, వైఎస్ఆర్ సీపీని గెలిపించి జగనన్నకు కానుక ఇచ్చేందుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అభ్యర్థించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి ముందు చూపుతో చేసిన అభివృద్ధి పనులతో చంద్రగిరి నియోజకవర్గ రూపురేఖలు మారాయని.. చంద్రగిరి చరిత్రలో జగనన్న పాలన చిరస్మరణీయంగా నిలుస్తుందని ఆయన వెల్లడించారు. శనివారం చంద్రగిరి మండలం రంగంపేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీటీసీ భోస్ చంద్రారెడ్డితో కలసి నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల జాబితాలను అందజేశారు. తండ్రికి తగ్గ తనయునిగా జనం ముందుకు వచ్చిన తన అన్నయ్య మోహిత్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. అనునిత్యం చంద్రగిరి ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని, కరోనా వంటి కష్టం వచ్చినా.. వరదలు వంటి విపత్తు వచ్చినా.. ఎవ్వరికి ఏ ఆపద వచ్చినా.. నేనున్నాను అంటూ అండగా నిలిచారంటూ గుర్తు చేశారు. దీంతో పండుగలు వచ్చినా పర్వదినాలు వచ్చినా తన కుటుంబ సభ్యులకంటే ఎక్కువగా ప్రజలకు ఏదో ఒకరకంగా సాయం చేస్తూ ప్రతి ఇంటికీ ఓ పెద్ద దిక్కుగా నిలిచే మంచి మనసున్న వ్యక్తిగా అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి చేసిన మేలుకు రుణం తీర్చుకోవాలంటే వైఎస్ఆర్ సీపీకి ఓటు వేయడం ఒక్కటే తమకున్న అవకాశం అంటూ పలువురు మహిళలు బహిరంగంగా స్పష్టం చేశారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని ఎక్కడా లేని విధంగా దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చుతో అభివృద్ధి చేసి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోనీష్ రెడ్డి, నాయకులు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటరమణ , మట్టా మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూపుతూ... సంక్షేమాన్ని వివరిస్తూ



శ్రీనివాసపురంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- శ్రీనివాసపురంలో చెవిరెడ్డి లక్ష్మి ఆత్మీయ పలకరింపు

తిరుపతి రూరల్: శ్రీనివాసపురం పంచాయతీలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి చేపట్టిన గడప గడపలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి అపూర్వ ఆదరణ లభించింది. చెవిరెడ్డి లక్ష్మి శ్రీనివాసపురం పంచాయతీలో రెండో రోజు శనివారం కూడా గడప గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించి, వైఎస్ఆర్ సీపీని గెలిపించాలని కోరారు. ముందుగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన ఆమె అక్కడి మహిళలకు నమస్కరిస్తూ గడపగడపకు వెళ్లారు. గడప గడపలోనూ ఆమెకు మహిళలు కర్పూర హారతులు పట్టారు. పూల వర్షం కురిపిస్తూ అభిమానాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పద్మావతిపురం మాజీ సర్పంచ్ గణపతినాయుడు, సర్పంచ్ పద్మావతి, ఎంపీపీ వేముల యశోద, వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, ఉప సర్పంచ్ సునీల్‌చౌదరి, డివిజన్ అధ్యక్షుడు లోకేష్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అరుణాచలం, మహేశ్వరి, ఫాతిమా, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట ఇచ్చాడు... మీ ఇంటికే తెప్పించాడు

- చింతగుంటలో పల్లెబాట
- సంక్షేమంతో పల్లె ప్రజలు సంతోషం



చింతగుంట పంచాయతీలో పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న చెవిరెడ్డి మంజుల

భాకరాపేట: జగనన్న మాట ఇచ్చారు... ప్రతిదీ మీ ఇంటికి తెచ్చి ఇప్పించారని చెవిరెడ్డి మంజుల అన్నారు. ఎర్రావారిపాళెం మండలం చింతగుంట పంచాయతీలో శనివారం పల్లెబాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా... లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటా జగనన్నకు మద్దతు తెలుపుతూ నవ్వుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నేరుగా లబ్ధిదారులుకు అందించడం పక్కాగా జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి వలంటీర్ల ద్వారా అందించడం చేస్తుందన్నారు. ఎర్రావారిపాళెం మండలాన్ని తుడా పరిధిలోకి తీసుకొచ్చి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి పంచాయతీలోని గ్రామాల్లో తుడా నిధులతో ప్రజా అవసరాలను తీర్చిన ఘనత చెవిరెడ్డి కుటుంబానికే దక్కుతుందన్నారు. సంక్షేమానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి తిరిగి సీఎం కావాలంటే వైఎస్ఆర్ సీపీ గెలవాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెమ్మ, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి, డివిజన్ పార్టీ అధక్షుడు గుణశేఖర్‌రెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మీ, మాజీ సర్పంచ్ బాబీ, పంచాయతీ కన్వీనర్ లోకేష్, సచివాలయ కన్వీనర్ నరేష్, బ్రహ్మయ్య, రమేష్, బాలాజీ, నందకుమార్, హరినాథరెడ్డి, జయంత్, రామచంద్రారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చట్ట ప్రకారమే అనుమతులు

- ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- తిరుపతి రూరల్ ఎంపీడీఓ రమేష్‌బాబు



ఎంపీడీఓ రమేష్‌బాబు

తిరుపతి రూరల్: గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు, ఆస్తులపై రాజకీయ, వాణిజ్య ప్రచారానికి సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలు, వాల్‌పోస్టర్లను ఏర్పాటు చేసుకునేందుకు చట్టప్రకారమే అనుమతులు ఇస్తామని తిరుపతి రూరల్ మండలం ఎంపీడీఓ రమేష్ బాబు తెలిపారు. రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎలాంటి ప్రచారాలకు అయినా ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అన్నారు. ప్రచారం కోసం ఇష్టారాజ్యంగా గోడపత్రికలు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయకూడదని సూచించారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని కోరారు. ప్రభుత్వం విధించిన నిబంధనల మేరకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అనుమతులు లేకుండా ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు, ఆస్తులపై గోడపత్రికలు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఏమైనా ప్రచార సామగ్రిని ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

బంగారు తిరుచ్చిపై కల్యాణ వెంకన్న



బంగారు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిచ్చారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేక సేవ నిర్వహించి వజ్రవైఢూర్యాలు, మరకత మాణిక్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను కల్యాణ మండపానికి వేంచేపు చేసి వైఖానస ఆగమోక్తంగా కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో విద్యుత్ కాంతుల నడుమ స్వామి, అమ్మవార్లకు ఊంజల్ సేవ చేపట్టారు. సర్వాలంకర శోభితుడైన శ్రీనివాసుడు, అమ్మవార్లతో కలసి బంగారు తిరుచ్చి వాహనంపై ఆశీనులై నాలుగు మాడ వీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, జమేదారు జలంధర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఇళ్ల కోసం... కుంట్రపాకం గుట్ట ముట్టడి

- 3 వేల మంది పేదలతో కమ్యూనిస్టు పార్టీల ఆందోళన
- అడ్డుకున్న రెవెన్యూ అధికారులు



కుంట్రపాకంలో సీపీఐ, సీపీఎం నాయకులతో చర్చిస్తున్న తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి

తిరుపతి రూరల్: కుంట్రపాకం పంచాయతీలో ఉద్రిక్తత నెలకొంది. పేదలకు ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో వేలాది మందితో ముట్టడి కార్యక్రమం చేపట్టారు. సర్వే నెంబర్ 612లో గుట్ట పొరంబోకుగా నమోదైన 131 ఎకరాల ప్రభుత్వ భూమిలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీలు డిమాండ్ చేశాయి. తిరుపతి, తిరుపతి రూరల్ మండలాలకు చెందిన 3వేల మందితో ఆందోళన చేపట్టారు. గుడిసెలు వేసేందుకు ప్రయత్నించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ ప్రయత్నాలను తిరుపతి రూరల్ తహసీల్దార్ మెహబూబా బీ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం...

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి తెలిపారు. కుంట్రపాకం గుట్ట వద్ద ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆయన సందర్శించారు. ఆందోళనకారులతో మాట్లాడారు. 612లోని 131 ఎకరాల గుట్ట పొరంబోకు భూమి గ్రీన్ ట్రిబ్యునల్ పరిధిలో ఉందని, అక్కడ ఎలాంటి స్థలాలు ఇవ్వడానికి అనుమతి లేదని తెలిపారు. ఇళ్ల స్థలాలు లేనివారి దరఖాస్తులు ఇస్తే... పరిశీలించి అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడో ఇవ్వడం కాదని, గుట్ట వద్దే ఇవ్వాలని సీపీఐ, సీపీఎం నాయకులు పెంచలయ్య, సహదేవ, రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ తహసీల్దార్ మెహబూబా బీ, ఆర్ఐ శివకుమార్, వీఆర్ఓ బాబ్జి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సనాతన ధర్మానికి వేదాలే మూలం



సదస్సులో ప్రసంగిస్తున్న వేదిక్ వీసీ రాణి సదాశివమూర్తి

తిరుపతి సిటీ: భారతీయ సనాతన ధర్మానికి వేదాలే మూలమని వాటిలోని జ్ఞానాన్ని తెలుసుకోవాలని వేదిక్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి పిలుపునిచ్చారు. శనివారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వేదభాష్య విభాగం ఆధ్వర్యంలో జరిగిన భారతీయ జ్ఞానపరంపరలో శిక్షాగ్రంథాల గొప్పతనం అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భారతీయ జ్ఞాన పరంపర అనేది దేశానికి ఉన్న అపార సంపద అన్నారు. మన రుషులు భూత, భవిష్యత్, వర్తమాన కాలాల్లోని పలు విషయాలను దూరదృష్టితో వేల సంవత్సరాల ముందే వేదాలు, శాస్త్రాలలో వివరించారని తెలియజేశారు. ఎస్వీయూ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, మహామహోపాధ్యాయ సత్యవాగీశ్వర ఘనాపాఠి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుపతి(అలిపిరి): తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కాకుండా నేరుగా దర్శనం కల్పిస్తున్నారు. శుక్రవారం రథసప్తమి సందర్భంగా రాత్రి వరకు 77,483 మంది స్వామివారిని దర్శించుకోగా 19,276 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు డైరెక్టు లైన్ ద్వారా 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఎమ్మెల్యే పెళ్లి కానుక అందజేత



పెళ్లి కానుక అందజేస్తున్న గురుశంకర్, సాకిరి భూపాల్

భాకరాపేట: చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నూతన వధూవరులకు అందజేసే పెళ్లి కానుకను భాకరాపేట డివిజన్ అధ్యక్షుడు గురుశంకర్, సర్పంచ్ సాకిరి భూపాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. శనివారం నూతన వధూవరులైన బిందుశ్రీ, నాగరాజులకు వివాహం నిశ్చయం కావడంతో బంగారు తాళిబొట్టు, అమ్మవారి పసుపు, కుంకుమ, భాసికాలు, పట్టువస్త్రాలు, తిరుమల శ్రీవారి ప్రసాదం, గ్రీటింగ్ కార్డుతో కూడిన ఎమ్మెల్యే పెళ్లి కానుకను వధువు తల్లిదండ్రులకు శనివారం అందజేశారు. వధూవరుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్, వార్డు మెంబరు ఈశ్వరయ్య, నాయకులు పురుషోత్తం, మణి పాల్గొన్నారు.

పుదిపట్లలో మహనీయులకు అవమానం

- రోడ్డు పైకి అంబేడ్కర్, పూలే, ఎన్టీఆర్ విగ్రహాలు
- బడి సుధాయాదవ్‌పై మండిపడిన గ్రామస్తులు



వైఎస్ఆర్ విగ్రహానికి అడ్డంగా రోడ్డుపై ఉంచిన ఎన్టీఆర్, అంబేడ్కర్, పూలే విగ్రహాలు

చంద్రగిరి: పుదిపట్ల సర్పంచ్ బడి సుధాయాదవ్ ప్రచార యావ పరాకాష్టకు చేరింది. మీడియాలో పేరు రావాలని, పేపర్లో ఫొటో కోసం అడ్డదారులు తొక్కుతున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా తన ప్రచార పిచ్చి కోసం రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాలను రోడ్డుపైకి తెచ్చాడు. తన రాజకీయ స్వార్థం కోసం వారి విగ్రహాలను అడ్డం పెట్టుకుని బేరాలకు దిగాడు. తీరా గ్రామస్తులు అడ్డం తిరగడంతో విగ్రహాలను తీసుకుని వెళ్లాడు.

ఇదీ జరిగింది

పుదిపట్ల పంచాయతీలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వైఎస్ఆర్ సీపీ శ్రేణులు నిర్ణయించాయి. అందులో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించేందుకు దిమ్మెను నిర్మించారు. శిలాఫలకం ఏర్పాటు చేశారు. అయితే బడి సుధాయాదవ్ దీనిని రాజకీయం చేయాలని ప్రయత్నించాడు. తన అనుమతి తీసుకోవాలని, లేకుంటే దిమ్మెను తొలగించాలని చెప్పడమే కాకుండా, దౌర్జన్యంగా దిమ్మెకు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కూడా తొలగించారు. దీంతో వైఎస్ఆర్ సీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పక్కనే ఉన్న టీడీపీ దిమ్మెకు ఎవరు అనుమతి ఇచ్చారని, దానికి లేని అనుమతి మాకు ఎందుకు... అంటూ నిలదీశారు. దీంతో పక్కనే ఉన్న వైఎస్ఆర్ విగ్రహం ఎదుట అంబేడ్కర్, పూలే, ఎన్టీఆర్ విగ్రహాలను పెడతామని, అప్పటికప్పుడే మూడు విగ్రహాలను తెప్పించి రోడ్డుపైన ఉంచారు. మీ స్వార్థం కోసం మహనీయుల విగ్రహాలను రోడ్డుపైకి తీసుకువస్తారా...అంటూ స్థానికులు బడి సుధాయాదవ్‌పై మండిపడ్డారు. స్థానికుల ఆగ్రహంతో రోడ్డుపైన ఉంచిన మూడు విగ్రహాలను తీసివేశారు.

గతంలోనూ....

చంద్రగిరి మండలం వెంకటంపేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పర్యటించినప్పుడు, డ్రైనేజీ సమస్యను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ సమస్య పరిష్కరించేందుకు రూ.30 లక్షలను తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి మంజూరు చేశారు. అయితే తర్వాత రెండు రోజులకు గ్రామంలో పర్యటించిన బడి సుధాయాదవ్ డ్రైనేజీ సమస్యపై గగ్గోలు పెట్టారు. పచ్చ మీడియాను తీసుకెళ్లి మరో ఉద్ధానం అంటూ విమర్శలు చేశాడు. మా ఊర్లో నీ హడావిడి అక్కర్లేదు...అంటూ వెంకటంపేట వాసులు బడి సుధాయాదవ్‌పై తిరగబడడంతో తోకముడిచాడు.